తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ గురువారం 29-02-2024 పేజీల్-12

## హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు

### హైరైజ్ అనుమతులపై కీలక ఫైళ్లు స్వాధీనం
### ఫైళ్లను సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

హైదరాబాద్,ఫిబ్రవరి28: హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు కలకలం రేపుతున్నాయి. హెచ్ఎండీఏ కార్యాలయంలో బుధవారం ఉదయం నుంచి విజిలెన్స్ సోదాలు కొనసాగాయి. 50 మంది స్పెషల్ టీమ్‌తో సోదాలు చేపట్టారు. గత ప్రభుత్వంలో అనుమతి ఇచ్చిన ఫైల్స్‌ను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మైత్రీవనం నాలుగో అంతస్తులో ఉన్న అన్ని ఫైల్స్‌ను విజిలెన్స్ సీజ్ చేసింది. అంతేకాకుండా.. స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లోని ఏడో అంతస్తులో కూడా తనిఖీలు చేస్తున్నారు. అరెస్ట్ వారెంట్‌తో వెళ్లిన విజిలెన్స్ నిఘా టీం.. హెచ్ఎండీఏ ఇద్దరు డైరెక్టర్లు గతంలో అనుమతించిన ఫైల్స్‌పై ఆరా తీశారు. ఆన్‌లైన్

మిగతా 4లో..



## వంగరలో బండి కాన్వాయ్‌పై దాడి

### కోడిగుడ్లతో దాడిచేసిన దుండగులు

### పివి స్వగ్రామంలోనే ఇంతదారుణం అని బండి విమర్శ

### పివికి భారతరత్న ఇచ్చి మోడీ గౌరవించారని వెల్లడి

హన్మకొండ,ఫిబ్రవరి28: భాజపా ఎంపీ బండి సంజయ్ కాన్వాయ్‌పై కోడిగుడ్ల దాడి జరిగింది. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో బుధవారం చోటుచేసుకుంది. ప్రజాహిత యాత్రలో భాగంగా సంజయ్ అక్కడ పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో వంగరలో దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఇంటిని సందర్శించారు. అనంతరం ముల్కనూర్ బయల్దేరుతుండగా ఇద్దరు వ్యక్తులు కోడిగుడ్లు విసరడంతో అవి కాన్వాయ్‌లోని మీడియా వాహనంపై పడ్డాయి. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని భాజపా నేతలు ఆరోపించారు. పోలీసులకు ముందే సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోలేదన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ పోలీసుల సమక్షంలో కోడిగుడ్లతో దాడి జరిగినా వారు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు భద్రత అక్కర్లేదు. పోలీసులు నాతో రావొద్దు. నా రక్షణ మా కార్యకర్తలే చూసుకుంటారని

మిగతా 2లో..



## రేవంత్‌కు సవాల్‌చేసే హక్కు లేదు

- కొడంగల్‌లో ఓడినా ఎంపిగా పోటీచేశారు
- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్య
- రేవంత్ భాష మార్చుకోక పోవడం దారుణం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- మహిళలను కించపరిచేలా రేవంత్ వ్యాఖ్యలు
- ఇందిరమ్మ రాజ్యం అంటే మహిళలను అగౌరవపర్చడమేనా?
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి28: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. తెలంగాణలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. అధికార కాంగ్రెస్ , ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సవాల్ విసిరే అర్హత ముఖ్యమంత్రికి లేదని, గతంలోనూ ఓ సవాల్ చేసి రేవంత్‌రెడ్డి తోక ముడిచారని అన్నారు. తాను కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని రేవంత్ చెప్పారని.. కానీ ఆ మాట తప్పారని.. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేశారని అన్నారు.

మిగతా 2లో..



## తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### ఆదిలాబాద్‌లో ప్రమాదానికి గురైన విద్యార్థి

### నిముషం ఆలస్యం నిబంధనతో కొందరికి నిరాకరణ

హైదరాబాద్,ఫిబ్రవరి28: తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. అయితే ఆదిలాబాద్ జిల్లాలో బైక్‌పై వస్తున్న విద్యార్థి బస్సును ఢీకొని గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించడంతో పరీక్ష రాయలేకపోయాడు. బుధవారం నుంచి మొదలైన పరీక్షలు మార్చి 19 వరకు జరగనున్నాయి. ఉదయమే పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్షలకు హాజరయ్యారు. వీరి కోసం ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేశారు. నిమిషం ఆలస్యం అయినా ఎగ్జామ్ హాల్ లోకి అధికారులు అనుమతించ లేదు. నిమిషం నిబంధన కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది విద్యార్థులు ఎగ్జామ్ సెంటర్ నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు. కుత్బుల్లాపూర్ గాంధీ నగర్ లోని కేమ్ బ్రిడ్జ్ కళాశాల లో ఇద్దరు విద్యార్థులు నాలుగు నిమిషాలు

మిగతా 2లో..

## హెచ్‌ఎండీఏలో విజిలెన్స్ సోదాలు

మొదటిపేజీ తరువాయి..

డేటా నుంచి చెరువులు మాయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నాలుగు రోజుల క్రితమే దాడులు జరుగుతాయని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులను ముందే హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 3,500 చెరువుల డాటా ఆన్‌లైన్‌లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే చెరువుల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలకు రంగం సిద్ధమైంది. అక్రమ లే-అవుట్, బిల్డింగ్ అనుమతులపై దర్యాప్తు చేస్తున్నారు. హెచ్ఎండీఏలో కొన్ని రోజుల క్రితం ఏసీబీ కూడా దాడులు నిర్వహించింది. ఫైళ్లను పరిశీలించే క్రమంలో హెచ్ఎండీఏలోని ఘట్‌కేసర్, శంషాబాద్, శంకర్‌పల్లి జోన్‌లకు చెందిన ప్లానింగ్ అధికారులు, ఏపీఓలను తమ వద్దకు రప్పించి పలు అనుమతులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యంగా 2018 నుంచి 2023 వరకు పని చేసిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ హయాంలో ఇచ్చిన హై రైజ్ భవనాల అనుమతులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. ఒకవైపు విజిలెన్స్ సోదాలు కొనసాగుతుండగానే.. మరోవైపు హెచ్ఎండీఏపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అవినీతి వ్యవహారంపై సీఎం సీరియస్ అయ్యారు. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. విజిలెన్స్ విచారణతో నిగ్గు తేల్చాలని నిర్ణయం తీసుకున్న సీఎం.. సమీక్షలో దాడులపై ఆరా తీశారు.

# తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

ఆలస్యంగా రావడంతో, కళాశాల యాజమాన్యం పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించ లేదు. సిద్దిపేట జిల్లా సిద్దిపేట ప్రభుత్వ బాలుర కళాశాలకు ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలకు ఇద్దరు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో అధికారులు అనుమతించకపోవడంతో వెనుదిరి వెళ్లారు విద్యార్థులు. బైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో ఎగ్జామ్ కు అధికారులు అనుమతించకపోవడంతో వెళ్లిపోయారు విద్యార్థులు. మొదటి, రెండో సంవత్సరాలకు కలిపి 9,80,978 మంది పరీక్ష రాయనున్నారు. మొదటి సంవత్సరంలో 4,78,718, రెండో సంవత్సరంలో 5,02,260 మంది హాజరు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,521 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించ బోమని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా కాపీ కొట్టినా.. ఒక వ్యక్తికి బదులు మరో వ్యక్తి పరీక్ష రాసినా క్రిమినల్ కేసు నమోదు చేయనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండనుంది. విద్యార్థులు ఆయా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షలకు వెళ్తున్న విద్యార్థి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడిగొండ మండలం వడూర్ గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ (17) ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. పరీక్ష రాసేందుకు బుధవారం ఉదయం బైక్‌పై ఇచ్చోడకు బయల్దేరాడు. మార్గమధ్యంలో హైవేపై బస్సు నిలిపి ఉండటంతో వెనుక నుంచి బైక్ ఢీకొట్టింది. దీంతో విద్యార్థి తలకు బలమైన గాయమైంది. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో ఇచ్చోడ పీహెచ్‌సీనికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.

# వంగరలో బండి కాన్వాయ్‌పై దాడి

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. ఈ ఘటనతో హనుమకొండ జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. బండి సంజయ్ ప్రజాహిత యాత్ర కాన్వాయ్ పై గుర్తు తెలియని దుండగులు కోడిగుడ్లతో దాడితో పోలీసులు కూడా అలర్ట్ అయ్యారు. భీమదేవరపల్లి మండలం వంగరలో ఘటన జరిగింది. పీవీ నరసింహారావు స్వగ్రామంలో పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి వెళ్తుండగా కాన్వాయ్ పై కోడిగుడ్లు పడటం స్థానికంగా ఉద్రిక్తతకు దారి తీసింది. పీవీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుంచి ప్రధానిగా పనిచేసిన ఏకైక నాయకుడు పీవీ నర్సింహారావు అని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ ఠీవిగా, పీవీ బహుభాషా కోవిదుడు, కవిగా, రచయితగా, జర్నలిస్టుగా పనిచేశారని తెలిపారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని గట్టెక్కించి దేశానికి ఎనలేని సేవలను చేశారని చెప్పారు. అలాంటి వ్యక్తికి భారత రత్న ప్రకటించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు. పీవీలాంటి గొప్ప వ్యక్తి చనిపోతే కనీసం ఢిల్లీలో అంత్య క్రియలు జరపకుండా పీవీ ఆత్మను, ఆయన కుటుంబ సభ్యులను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. పీవీని కాంగ్రెస్ పార్టీ ఎందుకు అవమానించిందో ఇప్పటికీ వివరణ ఇవ్వలేదన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించినా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం కూడా వ్యక్తం చేయలేదని విమర్శించారు.

## కాకతీయ లో ఘనంగా జాతీయ సైన్ దినోత్సవం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని, విద్యార్థినీ,విద్యార్థులు,ఉపాధ్యాయులు జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు చేసి,బాల శాస్త్రవేత్తలుగా మారి ఔరా!అనిపించి, అబ్రపరిచారు. సైన్స్ ప్రాజెక్టను పరిశీలించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రముఖులు పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను చూసి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, చేసిన సైన్స్ పరికరాలు రేపటి శాస్త్రవేత్తలుగా మారుస్తాయని ఉద్బోదించారు. విద్యార్థులు చిన్ననాటి నుండే మహాత్ముల అడుగుజాడల్లో పయనించి, గొప్పవారిగా ఎదగాలని ఆకాంక్షించారు.ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వల్ల,విద్యార్థులలోని సృజనాత్మకత బయటపడి వారిని ఉన్నతులుగా తయారు చేస్తుందన్నారు. అందుకోసం ప్రతి తల్లిదండ్రులు విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ, వారిని నిరంతరం మంచి విషయాలను బోధించే, పాఠశాలలో చేర్పించాలన్నారు.ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులకు నగదు బహుమతులతో పాటు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, ,పాల్గొన్నారు.



## రేవంత్‌కు సవాల్‌చేసే
# హక్కు లేదు

మొదటిపేజీ తరువాయి..

ఇదే సమయంలో బాల్క సుమన్ కాంగ్రెస్ పార్టీకి ఓ సవాల్ విసిరారు. దమ్ముంటే రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించి.. పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, హామీలను నమ్మి జనం ఓటు వేస్తే.. ప్రభుత్వం వాళ్లకు శఠగోపం పెడుతోందని ఆరోపించారు. ఎన్నికల ముందు అందరికీ గృహజ్యోతి ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కోతలు పెడుతున్నారని విమర్శించారు. తెల్ల రేషన్ కార్డ్ ఉన్న వాళ్లందరికీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని కోరారు. కోటి పది లక్షల మంది గృహ విద్యుత్ వినియోగ దారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని పేర్కొన్నారు. కాళేశ్వరంలో బ్యారేజ్‌లు కొట్టుకుపోవాలని కుట్ర చేస్తున్నారని బాల్క సుమన్ వ్యాఖ్యానించారు. మేడిగడ్డకు వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు ఎవరూ భయపడరని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జరిగిన చెల్లింపులపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. అర్హులైన వారికి వెంటనే రైతుబంధు ఇవ్వాలని.. మెగా డీఎస్సీ వేయడంతో పాటు నిరుద్యోగులకు భృతి ఇవ్వాలని బాల్క సుమన్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ అయ్యాక భాష మార్చుకుంటాడని అనుకున్నా. కానీ రోజు రోజుకు సహనాన్ని కోల్పోయి ప్రతిపక్షంపై దాడి చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హనుమకొండలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై మాట్లాడుతున్న వారిపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి తీరు జుగుప్సాకరంగా ఉందని మండిపడ్డారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త రాష్ట్రమైన తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారు. కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థల మెప్పుపొందారని గుర్తు చేశారు. తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయం కోసమే వాడుకుంటుందని విమర్శించారు. చిన్న చిన్న లోపాలు ఉంటే సరి చేసి రైతులకు నీళ్లందించాలి. ఏవైనా తప్పులు జరిగితే చర్యలు తీసు కోవాలని మేమే చెబుతున్నాం. అలాంటప్పుడు రాజకీయం చేయడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పేరుకే జాతీయ పార్టీ కానీ అదో కుటుంబ పార్టీ అని ఆరోపించారు. రాజకీయాలకు మగతనానికి సంబంధం ఏంటి? సోనియా, ప్రియాంక ఇద్దరు మహిళల నాయకత్వంలో పనిచేస్తూ మగతనం గురించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. మల్కాజ్‌గిరి సెగ్మెంట్‌లో ఒక్క సీటు ఎందుకు గెలుచుకోలేక పోయావని ప్రశ్నించారు. కాళేశ్వరంపై చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టడానికే మేడిగడ్డకు బీఆర్ఎస్ వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఒక రాష్ట్రానికి సీఎం అనే విషయం గ్రహించి భాష మార్చుకోవాలని హితవు పలికారు. మహిళలను కించపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగానే రేవంత్ రెడ్డి భాష ఉందని.. ముఖ్యమంత్రి అనే సోయి ఆయనకు లేదని మండిపడ్డారు.ఇందిరమ్మ రాజ్యం అంటూ మహిళలను అగౌరవపర్చే విధంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడిన సత్యవతి రాథోడ్.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఎన్ని హామీలు ఉన్నాయో రేవంత్ రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల్లో మొత్తం 13 హామీలు ఉన్నాయన వివరించారు. మహాలక్ష్మి పథకం కిందనే మూడు హామీలు ఉన్నాయని సత్యవతి రాథోడ్ అన్నారు. మహిళలకు ఇస్తామన్న 2,500 రూపాయల హామీ ఏమైందని ప్రశ్నించారు. 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ 40 లక్షల మందికి మాత్రమే వర్తిస్తుందని.. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులకు ఈ స్కీం వర్తింపజేయాలని అన్నారు. గ్యాస్ కనెక్షన్లు కేవలం మహిళల పేరు మీద ఉంటేనే సబ్సిడీ వస్తుందని ప్రభుత్వం చెప్తోందని.. గ్యాస్ కనెక్షన్లు పురుషుల పేరు మీద ఉన్నా సబ్సిడీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం బోగస్ పథకంగా మారిందని ఆమె ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులను



నడపాలని సత్యవతి రాథోడ్ కోరారు. మహిళలకు సరిపడా బస్సులను ప్రభుత్వం నడపాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల చట్టబద్ధత ఏమైందని నిలదీశారు. పింఛన్లు 4,000 ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని ఆరోపించారు. గుడ్డిగా హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి ఆరు వందల కొర్రీలు పెడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పరుష పదజాలం మానుకోవాలని సత్యవతి రాథోడ్ హితవు పలికారు. కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడమే రేవంత్ రెడ్డి ఎజెండాగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీటును టచ్ చేసే వాళ్లు పక్కనే ఉన్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో ఉన్నారని అన్నారు. తాను జైలుకు వెళ్లానని అందరిని జైలుకు పంపాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని విమర్శించారు. దళితులు, గిరిజనులకు బీఆర్ఎస్ ప్రభుత్వం 100 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చిందని సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేది 100 యూనిట్లేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంచిన ఉద్యోగ నియామక పత్రాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించినవే అని గుర్తుచేశారు. రైతులకు ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో కౌలు రైతులను ఏ విధంగా గుర్తిస్తారని ప్రశ్నించారు. రైతులకు ఇస్తామన్న బోనస్ ఏమైందని నిలదీశారు. మేడిగడ్డను రిపేర్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని అన్నారు.

## క్రీడల ప్రోత్సాహానికి చేతులు
# కలిపిన గేమ్‌పాయింట్, మెరిడియన్ పాఠశాల

– నగరంలో 'గేమ్‌పాయింట్ బంజారా' క్రీడా కేంద్రం ప్రారంభం



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : నగరంలో మెరుగైన క్రీడా మౌలిక సదుపాయాలు, ప్రొఫెషనల్ శిక్షణను అందించే ప్రయత్నంలో భాగంగా నగరంలోని ప్రముఖ స్పోర్ట్స్ సర్వీసెస్ ప్రొవైడర్ గేమ్‌పాయింట్ మెరిడియన్ పాఠశాల భాగస్వామ్యంతో నగరంలో తమ కొత్త క్రీడా కేంద్రాన్ని ప్రారంభించినట్లు గేమ్ పాయింట్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో ఆదిత్య రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'గేమ్‌పాయింట్ బంజారా' పేరిట బంజారాహిల్స్‌లోని మెరిడియన్ పాఠశాల ప్రాంగణంలో దీన్ని ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌లో గేమ్‌పాయింట్‌కు ఇది తొమ్మిదో కేంద్రం కాగా, బంజారాహిల్స్ ప్రాంతంలో మొదటిదని అన్నారు. అన్ని వయస్సుల వారిని వివిధ క్రీడల్లో ప్రోత్సహించడంతో పాటు పిల్లలతో అనేక క్రీడా క్రీడా కార్యకలాపాల్లో పోటీపడేలా చేయాలనే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేశామన్నారు. మెడియన్ విద్యార్థులు పాఠశాల పూర్తయిన తర్వాత ఈ క్రీడా కేంద్రంలో క్రీడల్లో పాల్గొని, తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వీలు కలుగుతుందని మెరిడియన్ స్కూల్ తేజస్వి బుట్టా పేర్కొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి

– పామేన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి
– గ్రామ ప్రజలతో కలిసి సీసీ రోడ్లను ప్రారంభించిన గోపాల్ రెడ్డి



చేవెళ్ల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి): గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని పామేన మాజీ సర్పంచ్ దావల్గరి గోపాల్ రెడ్డి అన్నారు.చేవెళ్ల మండలం పామెన గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 5 లక్షల నిధులతో నిర్మించిన సి సి రోడ్డును పామేన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్, మాజీ వార్డు సభ్యులు దావల్ గారి చంద్రారెడ్డి, మరియు మంగలి విటల్, చేవెళ్ల మండలం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దావల్ గారి కరుణాకర్ రెడ్డి, రాజు, మహేందర్, కారోబార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి సర్ సివి రామన్ సేవలు ఎనలేనివి

– ఛత్రినాక అసిస్టెంట్ ఏసీపీ సిహెచ్ చంద్రశేఖర్




హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయికి ఇనుమడింప జేసిన వ్యక్తుల్లో సర్ సివి.రామన్ అగ్ర గణ్యుడని ఛత్రినాక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్.చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు బుధవారం జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త, జ్ఞాన భారతి మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకర్ రావు అధ్యక్షతన గౌలిపురాలోని జ్ఞాన భారతి మోడల్ హైస్కూల్ లో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రభుత్వ డిస్ట్రిక్ట్ సైన్స్ హైదరాబాద్ జిల్లా అధికారి సి.ధర్మేంద్రరావు మాట్లాడుతూ మనిషిని మహనీయుడుగా మార్చేది సైన్స్ విజ్ఞమేనని అన్నారు. టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ మాట్లాడుతూ 1930లో నోబుల్ బహుమతిని అందుకొని భారతరత్న అందుకున్న సమయంలో సివి.రామన్ చేసిన ప్రసంగం నేటి యువకులకు ఎంతో ప్రేరణగా నిలుస్తుందన్నారు.

# రఘువంశీ మెషిన్ టూల్స్ స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజిన్




హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న రఘు వంశీ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆత్మనిర్భర్ భారత్ పూర్తి స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజిన్ ను ప్రారంభించడం గర్వకారణం అని ఆర్వీఎంటీ ఎండీ వంశీ వికాస్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రఘు వంశీ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కేంద్రంలో ఇంజిన్ ప్రత్యక్ష పరీక్షను ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, రక్షణ శాఖ మంత్రి మాజీ సైంటిఫిక్ అడ్వైజర్, డీఆర్ డీవో మాజీ ఛైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి సమక్షంలో ఈ ప్రయోగం జరిగిందన్నారు. అసెంబ్లీ, టెస్ట్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారన్నారు. దేశంలోనే తొలిసారిగా స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజన్ అభివృద్ధి, ప్రపంచ స్థాయిలో అత్యాధునిక ఏరో స్పేస్, రక్షణ సాంకే తికతల రూపకల్పన, తయారీ, అమలులో కంపెనీ సామర్థ్యాన్ని తెలిపిందన్నారు. రఘువంశీ గ్రూప్ సీఓఓ అరవింద్ మిశ్రా మాట్లాడుతూ ఇది ఏరోస్పేస్ ఆవిష్కరణలకు గ్లోబల్ హబ్‌గా మారాలనే భారతదేశ నైపుణ్యం, సంకల్పానికి నిదర్శనం అన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనతో విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెరుగుతుంది

– టెక్నో స్కూల్స్ బోధనలు ప్రశంసనీయం
– ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్యా వెంకట్



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : విద్యార్థుల్లో నెలకొన్న సామాజిక స్పృహను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్ అన్నారు. బుధవారం సత్యం టెక్నో స్కూల్ లో సైన్స్ ఫెయిర్ 2024 (వైజ్ఞానిక ప్రదర్శన) ను విద్య వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ లలో పలు వైజ్ఞానిక ప్రదర్శనలు సత్యం టెక్నో స్కూల్ చైర్మన్ గుజ్జు సత్యం తోపాటు తిలకించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల్లో సామాజిక స్పృహను పెంపొందించాలంటే సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారని అన్నారు. విద్యా రంగంలో పోటీ కారణంగా కేవలం బట్టీ చదువులకే పరిమితం కాకుండా సృజనాత్మకతను పెంపొందించే విధంగా పాఠాలు బోధిస్తే వారు భావి భారత పౌరులుగా తీర్చిదిద్ద గల శక్తి అధ్యాపక వర్గానికి ఉంటుందన్నారు. చిరుప్రాయంలోనే పిల్లలు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివే బోధనా రంగ వ్యవస్థ ఏర్పడాలన్నారు. తద్వారా పిల్లల చదువు సంస్కారం, సభ్యతతో ముందుకు సాగితే భావితరాలకు ఆదర్శ పౌరులు కాగలరని అన్నారు. సత్యం టెక్నో స్కూల్ చైర్మన్ గుజ్జు సత్యం మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు ఆదర్శనీయమైన బోధనతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రమశిక్షణ గల నైపుణ్యత అధ్యాపక వర్గంతో బోధనలు చేస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలల్లో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించడానికి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా పనితీరును అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవింద టెక్నో స్కూల్స్ డైరెక్టర్ అరవింద్ బాబు, ప్రిన్సిపాల్ వెంకటేశం, కరస్పాండెంట్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన నాలాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

– సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలు



కూకట్ పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,రెవిన్యూ మరియు వాటర్ వర్క్స్ ,జిహెచ్ఎంసి అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా మైసమ్మ చెరువు, కాముని చెరువు అభివృద్ధి పనులపై చర్చించి వీటి గుండా వెళ్ళే నాలాలు ఎట్టి పరిస్థితుల్లో వర్షాకాలం వచ్చే సమయానికి పూర్తి కావాలని సూచించారు. లేనియెడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. అలాగే అల్లాపూర్ డివిజన్ లోని శబ్దర్నగర్ ,రాజీవ్ గాంధీ నగర్ నాలా అభివృద్ధి కొరకు ఈ సమావేశంలో చర్చించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉన్న ఎడల తెలియపరచాలని అన్నారు. అలాగే రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్య కూడా రాకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సబియార్ గౌసుద్దీన్, ఎమ్మార్వో స్వామి, డి ఈ ఆనంద్, ఇరిగేషన్ ఎఇ లక్ష్మి నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల రాష్ట్ర కన్వీనర్‌గా టి సురేందర్

– నియమించిన గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం సదస్సు కుంట్లూర్ లో నిర్వహించారు. అండాలమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ(ఎఇఎస్), గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ(జిజిఎఫ్), గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్(జిజిపి), మమత ఎడ్యుకేషనల్ సొసైటీ(ఎంఈఎస్) సేవ్ ఎర్త్ ఫౌండేషన్(ఎస్ఇఎఫ్-సెఫ్), తెలంగాణ సర్వోదయ సొసైటీ(టిఎస్ఎస్), వినోబా డెవలప్మెంట్ సొసైటీ(విడిఎస్)సంస్థల సమన్వయంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు టి.సురేందర్ గత 25 సంవత్సరాలుగా చేస్తున్న సమాజ సేవలను గుర్తించి అభినందిస్తూ శాలువా కప్పి పైన పేర్కొనబడిన అన్ని స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర కన్వీనర్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా సామాజిక పరిస్థితులను మెరుగు పరచడానికి పని చేసే స్వతంత్ర సమూహమే ఎన్జీఓ అన్నారు. అలాంటి మన సమూహాలను సమర్థవంతంగా సమాజ సేవలో ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం నిరంతరం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ గణేష్ గౌడ్ చెట్టి, రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ మైనేని వాణి పాల్గొన్నారు.

## స్వామినారాయణ్ గురుకుల
# ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం






కీసర. ఫిబ్రవరి,28(ప్రజా జ్యోతి) విద్యా నైపుణ్యానికి వెలుగు వెలిగిన శ్రీ స్వామినారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా, ఉత్సాహంగా జరుపుకుంది. ఈ కార్యక్రమం విద్యార్థుల మనసులను రగిలించడంతోపాటు విద్యార్థుల్లో శాస్త్రీయ పరిశోధన స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సర్వోన్నత దేవుడు భగవాన్ శ్రీ స్వామినారాయణ్ దివ్య కృపతో పూజ్యమైన సాధువుల ఆశీర్వాదంతో, సైన్స్ డే వేడుకలు చాలా ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ వేడుక స్కూల్ ప్రిన్సిపాల్ డైరెక్టర్ యొక్క గౌరవనీయమైన ఉనికిని కలిగి ఉంది, వారు వారి వివేకం ప్రోత్సాహంతో కూడిన స్పీచ్ తో విద్యార్థులను ప్రేరేపించారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు అనేక వినూత్న నమూనాలను ప్రదర్శించడం ద్వారా తమ శాస్త్రీయ దృక్పథాన్ని ప్రదర్శించారు. పాఠశాలలోని ఓటీఎస్‌లో జరిగిన ఈ ఎగ్జిబిషన్‌లో సృజనాత్మకత, వైజ్ఞానిక చాతుర్యం అద్భుతంగా కనిపించాయి. విద్యార్థులు,సిబ్బంది ఇద్దరి దృష్టిని ఆకర్షించే విధంగా ప్రతి మోడల్‌ను సూక్ష్మంగా రూపొందించి ప్రదర్శించారు. ఎగ్జిబిషన్ యొక్క ఇంటరాక్టివ్ స్వభావం విద్యార్థులందరి నుండి ఉత్సాహంగా పాల్గొనడాన్ని ప్రోత్సహించింది. ప్రదర్శనలో ఉన్న విభిన్న నమూనాల శ్రేణిని అన్వేషించినప్పుడు, వారు సైన్స్ టెక్నాలజీ రంగాన్ని లోతుగా పరిశోధించడానికి ప్రేరేపించబడ్డారు. యువ అభ్యాసకులలో శాస్త్రీయ ఉత్సుకతను పెంపొందించడానికి ,ఆవిష్కరణల సంస్కృతిని ప్రోత్సహించడానికి ఉత్ప్రేరకంగా పనిచేసింది. నేడు వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో, భవిష్యత్తును రూపొందించడానికి శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందించుకోవడం చాలా అవసరం. నేషనల్ సైన్స్ డే వేడుకలు వంటి కార్యక్రమాల ద్వారా, శ్రీ స్వామినారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులలో జ్ఞానం పట్ల మక్కువ మరియు ఆవిష్కరణ కోసం దాహాన్ని కలిగించడానికి ప్రయత్నిస్తుంది. అచంచలమైన అంకితభావం, కృషితో ఈ ఈవెంట్‌ను అద్భుతంగా విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు,సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రేష్ఠత పట్ల వారి నిబద్ధత సంస్థ ద్వారా సమర్థించబడిన విలువలకు నిదర్శనం అని పేర్కొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ఆమనగల్ ప్రతినిధి ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండలంలోని జర్పుల తండా గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బతండా లో విజయ్ రాథోడ్ కుటుంబ సభ్యులు అయినా నేనావత్. భారతి-శంకర్ నాయక్ కుమార్తె విజయ ( మాధురి )వివాహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు హాజరై బుధవారం దుబ్బతండా లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హన్మ నాయక్. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్. కల్యాణి. పెళ్ళి కుమారుడి తల్లిదండ్రులు మాడ్గుల్ మండల మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్. జర్పుల తండా సర్పంచ్ హీర దేవి జైపాల్. మరియు శివ. శంకర్. రవి. రాజు .రాము.. తదితరులు పాల్గొన్నారు..



# చౌక్కంపేట గ్రామంలో వైభవంగా శ్రీ లక్ష్మీ సరస్వతి హెూమాలు

– ఉమ మహేశ్వర స్వామి దేవాలయం, కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన పెద్దలు గౌ"శ్రీ. చించోడ్ గిరిధర్ రెడ్డి

– హెూమంలో పాల్గొన్న యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి దంపతులు

– అభిమన్యు రెడ్డి గారి కుటుంబానికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



రాజాపూర్ ఫిబ్రవరి 28 (ప్రశజాజ్యోతి):- రాజాపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామంలో బుధవారం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ సరస్వతి హెూమాలు వైభవంగా కొనసాగాయి. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన చించోడ్ అభిమన్యు రెడ్డి గారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులు, మహిళలు క్రేన్ ద్వారా ఏర్పాటు చేసిన భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామ ముఖ్య కూడలిలోని బొడ్రాయి నుంచి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు భాజభజంత్రీలు పూలవర్షం కురిపిస్తూ వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న చించోడ్ అభిమన్యు రెడ్డి గారు, చించోడ్ గిరిధర్ రెడ్డి ఆలయ సమీపంలో చించోడు రేణుకా దేవి స్మారకార్థం నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపాన్ని,దేవాలయాన్ని ప్రారంభించారు. చౌక్కంపేట గ్రామంతో పాటు ఉమ్మడి దోండ్లపల్లి గ్రామాల నుంచి వచ్చిన పలువురి దంపతులతో కలిసి అభిమన్యు రెడ్డి దంపతులు గణపతి పూజ, యాగశాల ప్రవేశము. నవగ్రహ, వాస్తు, క్షేత్రపాలకయోగిని లింగతో భద్ర. సర్వతోభద్ర మండలపూజ, అగ్నిప్రతిష్ఠ. గణపతి నవగ్రహ, వాస్తు, రుద్ర, దుర్గా, లక్ష్మి సరస్వతి హెూమంలో సతి సమేతంగా హెూమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలను తిలకించేందుకు ఉమ్మడి దోండ్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్న ఉమ్మడి దోండ్లపల్లి గ్రామాల మాజీ సర్పంచులకు, ముఖ్యంగా చౌక్కంపేట గ్రామ యువతకు, మహిళలకు, గ్రామ పెద్దలకు చించోడు అభిమన్యు రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో చౌక్కంపేట గ్రామంతో పాటు రాజాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమన్యు యువసేన సభ్యులు, మహిళలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డికి
# కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలభిషేకం చేసిన డోకుర్ ప్రభాకర్ రెడ్డి



(ప్రజా జ్యోతి ఫిబ్రవరి28/ తలకొండపల్లి) తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అరు గ్యారంటీలులో బాగంగా మరో రెండు పథకాలు అయినటువంటి గృహ జ్యోతి 200 యూనిట్స్ ఉచిత కరెంట్,సిలిండర్ 500 అమలు చేసినందున తలకొండపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ శుభదిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ డోకూర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదల కోసం పనిచేసే ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అంది%శీ%చాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్తా,రంగా రెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి, అమన్గల్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ మాజీ ఎంపీటీసీ పెంటయ్య రాములు సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి,మోహన్ రెడ్డి. డేవిడ్ పబ్బతి వెంకటయ్య రామ్ మోహన్ రెడ్డి యాధిరెడ్డి తలకొండపల్లి గ్రామ అధ్యక్షులు రమేష్ మల్లేష్ రమేష్ వెంకటేష్ మైసయ్య జంగయ్య యువ నాయకులు శ్రీను సురేందర్ పురుషోత్తం. తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయమైన విద్యాబోధన అందించాలి

– మండల విద్యాధికారి శంకర్ రాథోడ్






నందిగామ, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి): షాద్నగర్ ఫరూక్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మశ్రీ శైలజ ఆధ్వర్యంలో పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో దాదాపు 70 ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యా అధికారి శంకర్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%శా%. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రావు, శ్రీను, విష్ణు వర్ధన్, సువర్ణ, వనజ తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్
- బిఆర్ఎస్ నాయకులు మలగారి

సత్యనారాయణ ఆధ్వర్యంలో మాఘ మాస సంకటహర చతుర్థి పూజలు



**నందిగామ, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** షాద్ నగర్ మున్సిపాలిటీ 20వ వార్డు వినాయక గంజ్ మార్కెట్ లో గణేష్ దేవాలయంలో ఈరోజు సంకట హర మాఘమాస సంకటహర చతుర్థి పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ గారు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత దొరుకుతుందని అన్నారు.నేటి సమాజంలో ఆధ్యాత్మికం అనేది కనుమరుగవుతుందని, ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరు భక్తి మార్గం వైపు నడవాలన్నారు. ఈ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏం సాని శ్రీనివాస్, పిన్నమోని గోపాల్, వన్నాడ వెంకటేష్, కోటిలింగం గౌడ్, కత్తి శేఖర్ అప్ప, అఖిల్, అభిలాష్, ట్రస్టు సభ్యులు శంకర్ లాల్ లహోటి, భగవాన్ దాస్ మాలాని , పూజారి రాజన్ శాస్త్రి, విష్ణవ్ శాస్త్రి మరియు భక్తులు పాల్గొన్నారు. భక్తి మార్గం వైపు నడవాలన్నారు. ఈ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏం సాని శ్రీనివాస్, పిన్నమోని గోపాల్, వన్నాడ వెంకటేష్, కోటిలింగం గౌడ్, కత్తి శేఖర్ అప్ప, అఖిల్, అభిలాష్, ట్రస్టు సభ్యులు శంకర్ లాల్ లహోటి, భగవాన్ దాస్ మాలాని , పూజారి రాజన్ శాస్త్రి, విష్ణవ్ శాస్త్రి మరియు భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాపరిషత్ ఉన్నత(బాలుర) పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ



**ప్రజా జ్యోతి షాబాద్ (28.02.2024)** జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాల లో బుధవారం నాడు జాతీయ జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్,ఉపన్యాస పోటీలతో పాటు వైజ్ఞానిక మేళాలను విద్యార్థులు ఏర్పాటు చేయడం జరిగింది, ప్రధానోపాధ్యాయులు ఎల్ నరసింహులు, సీనియర్ ఉపాధ్యాయులు డేవిడ్ రెడ్డి,విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు ఎస్ రామ్చందర్, వసుంధర, ఏ నర్సింలు, మరియు బాలకృష్ణ,నిర్మల,సరోజ, రాధ, ఆంజనేయులు, కేదార్నాథ్, మల్లికార్జున, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, ఏ డబ్ల్యు ఎస్ శిక్షకులు నాగసాయి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక మేళా అందరిని ఆకట్టుకున్నది పాఠశాలలో నిర్వహించిన పోటీలలో పాల్గొన్న విజేతరకు బహుమతులు ప్రధానం చేశారు.

## షాబాద్ మండలం మన్మరి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం







**షాబాద్ ప్రజా జ్యోతి(28.02.2024)** షాబాద్ మండలం మన్మరి ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వ్యాసరచన, క్విజ్, ఉపణ్యాస పోటీలతో పాటు వైజ్ఞానిక మేళాలను విద్యార్థులు ఏర్పాటు చేయడం జరిగింది , అదేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సైన్స్ ల్యాబ్ కు తీసుకెళ్లి, మానవ శరీరంలోని భాగాలను ప్రతి విద్యార్థికి తెలియజేయడం జరిగింది, మరియు సంస్కృతి కార్యక్రమాలు, మూఢనమ్మకాల నిర్మూలన కోసం నాటిక, పాటలు, స్పీచ్ లు, ఈ విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బసప్ప, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# ట్రిగ్గర్ హ్యాపీ స్టూడియోస్ ఫిల్మ్ మేకర్ శశాంక్

- ఖైతాన్ యొక్క గురువు శిష్యుడు
- ప్రత్యేకమైన మల్టీ ఫిల్మ్ డీల్ కోసం ఎంటర్టైన్మెంట్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** ట్రిగ్గర్ హ్యాపీ స్టూడియోస్ గ్లోబల్ మద్దతుతో సాహసోపేతమైన విజన్ ను ఆవిష్కరించింది. పవర్ హౌస్ హకుహెూడో,భారతదేశ వినోదంలో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంది ల్యాండ్ స్కేప్.ఇప్పుడు, మెంటార్ శిష్యుడితో ఒక స్మారక సహకారంతో వినోదం, వారు భారతీయ కథాకథనాలను సృజనాత్మకత ప్రపంచ ప్రభావంతో పునర్నిర్మిస్తున్నారు.చిత్రనిర్మాత-నిర్మాత శశాంక్ ఖైతాన్ నేతృత్వంలోని ఈ అద్భుతమైన భాగస్వామ్యం ఆధునిక భారతీయ సినిమాను కొత్త శిఖరాలకు తీసుకువెళుతుందని వాగ్దానం చేస్తుంది,నిష్ణాతులైన దర్శకుల నేతృత్వంలో వివిధ మాధ్యమాల్లో పెద్ద ఎత్తున మల్టీ-కంటెంట్ ఒప్పందాలకు ఒక ఉదాహరణను ఏర్పరుస్తుంది. ఖైతాన్, హంప్టీ శర్మ వంటి చిత్రాలతో విజయవంతమైన దర్శకుడిగానే కాకుండా.. దుల్హనియా, బద్రీనాథ్ కీ దుల్హనియా, ధడక్ చిత్రాలు కూడా సత్తా చాటాయి. మెంటార్ శిష్యుడి ఎంటర్టైన్మెంట్తో, అతను పరిశ్రమ పట్ల తన నిబద్ధతను స్థిరపరుస్తున్నాడు.ఖైతాన్ మాట్లాడుతూ "మెంటర్ శిష్యుడి ఎంటర్టైన్మెంట్ కథపై మక్కువ మరియు చిత్రనిర్మాణం యొక్క అన్ని కోణాలలో ప్రతిభను పెంపొందించడానికి అంకిత భావం నుండి పుట్టింది నేపథ్యాలు.. సన్నీ సంస్కారీ కి తులసి కుమారి, శశాంక్ ఖైతాన్, మెంటార్ శిష్యుడి ఎంటర్టైన్మెంట్ సంస్థలు కలిసి ట్రిగ్గర్ హ్యాపీ స్టూడియోస్తో ప్రత్యేక మల్టీ ఫిల్మ్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.ట్రిగ్గర్ హ్యాపీ స్టూడియోస్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, కొత్త దృష్టిని పెంపొందించడానికి,వర్ధమాన ప్రతిభకు మద్దతు ఇవ్వడానికి. ట్రిగ్గర్ హ్యాపీ స్టూడియోస్ సిఇఒ అమిత్ చంద్ర మాతో మాట్లాడుతూ,మా భాగస్వామ్యం, పెట్టుబడి సృజనాత్మకతను పెంపొందించడానికి, అభివృద్ధి చెందుతున్న ప్రతిభావంతులను శక్తివంతం చేయడానికి మా అచంచల అంకితభావాన్ని చూపిస్తుంది.ట్రిగ్గర్ హ్యాపీ స్టూడియోస్ స్టూడియో హెడ్ జిగ్యాసా శర్మ మాట్లాడుతూ, "కొన్ని భాగస్వామ్యాలు కేవలం సహకారానికి మించినవిబీ ఇది సమిష్టి దృష్టిని ప్రతిబింబిస్తుంది,ఇది వాటిలో ఒకటి. భారతదేశంలో కొత్త కథా నిబంధనలను తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.

# శంకర్పల్లి వైస్ ఎంపీపీగా బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి

- వైస్ ఎంపీపీగా ఎన్నుకున్న ఎంపీటీసీలకు ఇందుకు సహకరించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపిన ప్రవళిక వెంకట్ రెడ్డి



**చేవెళ్ల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలంలో బుధవారం ప్రజా పరిషత్ కార్యలయంలో వైస్ ఎంపీపీగా ఏకగ్రీవంగా పొద్దుటూరు ఎంపిటిసి ప్రవళిక వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. మండలంలో మొత్తం 13 మంది ఎంపీటీసీలు ఉండగా... మీర్జాగూడ వైస్ ఎంపీపీ, టంగుటూరు ఎంపీటీసీ ఇద్దరు మరణించగా ప్రస్తుతం 11మంది ఎంపీటీసీలు ఉన్నారు. వైస్ ఎంపీపీ పదవి ఖాళీ అయింది. ప్రస్తుతం ఉన్న 11 మంది ఎంపీటీసీలలో తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు ఈ ఎన్నికకు హాజరయ్యారు. మరో ఇద్దరు కొత్తపల్లి ,కొండకల్, ఎంపిటిసిలు రాలేకపోవడంతో మహాలింగాపురం ఎంపీటీసీ యాదగిరి పొద్దుటూరు ఎంపీటీసీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డినీ వైస్ ఎంపిపిగా ప్రతిపాదించారు. పర్వేద ఎంపీటీసీ వెంకట్ రెడ్డి వైస్ ఎంపిపీగా ప్రవళిక వెంకట్ రెడ్డిని బలపరిచారు. చేవెళ్ల డిఎల్ పిఓ సతీష్ చేతుల మీదగా వైస్ ఎంపిపి ప్రవళిక వెంకట్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ... చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు ఎంపీ రంజిత్ రెడ్డి,ఎంపీపీ గోవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జడ్పిటిసి,ఎంపీపీ ఎంపీటీసీలు, ప్రవళిక వెంకట్ రెడ్డిలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు వెంకయ్య గౌడ్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

– వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య

– చట్టానికి నిధులు పెంచి గత సౌకర్యాలు కల్పించాలి



**యాచారం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంతో పాటు గతంలో ఉన్న సౌకర్యాలను కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య పేర్కొన్నారు. బుధవారం మాల్ లో ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న ఉపాధి పనులను, ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంజయ్య మాట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి నిధులు భారీగా తగ్గించడంతో ఫలితంగా కూలీలకు సకాలంలో డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరోవైపు ఉపాధి హామీ చట్టంలో అనేక మార్పులు చేస్తూ కూలీలకు ఉపాధిని దూరం చేసే కుట్ర చేస్తుందని అన్నారు. పని ప్రదేశంలో కూలీలకు నీళ్లు, నీడ కనీస సౌకర్యాలతో పాటు మెడికల్ కిట్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. కొలతల ప్రామాణికంగా కాకుండా రోజుకు రూ. 600లు చెల్లింపు, ఏడాదిలో 200 రోజులు పని కల్పన, చేసిన పనికి వెంటనే పే స్లిప్పులు ఇవ్వడంతోపాటు కూలీల ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు.

# కుక్క తాగిన నీరే మనకు గతా?

– గత కొన్ని నెలలుగా పట్టించుకోని అధికారులు




**మొయినాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** పరిశుభ్రంగా ఉన్న నీరు తాగితేనే ఎన్నో రోగాలు వస్తున్నాయి, ఇంకా కుక్కలు తగిన నీరు తాగితే మన పరిస్థితి ఏంటి. యెన్కెపల్లిలో కుక్క తగిన నీరే మనకు గతా అని ప్రజలు వాపోతున్నారు. గత కొన్ని రోజులుగా గ్రామంలో పైప్ లైన్ పగిలిపోయిన గ్రామ సెక్రెటరీ వెంకటేశ్వర రెడ్డి పట్టించుకోలేదు. దీంతో బుధవారం నాడు ఒక శునకం పైప్లైన్ పగిలిన చోట ఆ నీరు తాగింది. తిరిగి అదే నీరు ఆ పైపులోనికి వెళుతుంది. ఆలా వెళ్లిన నీరు ప్రజలకు చేరి తాగుతున్నారు. గ్రామ సెక్రెటరీ పట్టించుకుని పైప్ లైన్ పగిలిన చోట రిపేర్ చేసి ఉంటె ఈ ఇబ్బంది ఉండేది కాదని గ్రామస్థులు వాపోతున్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి సీఎం కృషి



**జగదేవపూర్, ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** మహిళ ఆర్థిక అభ్యున్నతికి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని నిర్మల్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ పద్మారావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మిలో భాగంగా గృహ జ్యోతి 500 కే గ్యాస్ పంపిణీ పథకాలను అమలు చేయడంతో బుధవారం మండలంలోని నిర్మల్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ లను విడతల వారీగా సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ నాలుగు పథకాలను అమలు చేశారని మరో రెండు పథకాలను త్వరలోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్పించడం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీతో పేదలకు గ్యాస్ గుది బండ బాధలు తీరాయని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమ దిశగా సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని చెప్పారు. లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 సీట్లకు పైగా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రెండు ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్ కూడా దక్కదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో పేదలకు ఎలాంటి న్యాయం జరగలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో పేదలకు న్యాయం జరుగుతుందని, దాంతోపాటు సంక్షేమ పథకాలు ఇంటి గడపను తట్టుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చిన్నకోడూర్,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** రామునిపట్ల గ్రామ ప్రైమరీ స్కూల్ పాఠశాలలో సైన్స్ డే పురస్కరించుకొని బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగానిర్వహించారు. డీఈవో గా పంతం శ్రీజ, ఎంఈఓ గా కర్రె .ప్రహన్య. హెచ్ఎం బొమ్మగోని దివ్య. పిటిఎం పరిణయశ్రీ. వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మయ్య. బొమ్మగోని దివ్య మాట్లాడుతూస్వపరిపాలన దినోత్సవం, సైన్స్ డే ను పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు క్రమంగా పాఠశాలకు రావాలి మరెన్నో చదువులు చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వినోద్, సువర్ణదీవి, సంధ్యారాణి పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పక్షపాతి శ్రీనివాస్ రెడ్డి

– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



**చేర్యాల ప్రజాజ్యోతి :** నిరంతరం జనం కోసం, జర్నలిస్టుల సమస్యలపై దశాబ్దాల కాలంగా అనేక పోరాటాలు చేస్తున్న టీ.యూ.డబ్ల్యూ.జే. ఐజేయూ జాతీయ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియామకం కావడం హర్షణీయమని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని బషీర్ బగ్ ప్రెస్ క్లబ్ లో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాడంబరుడు అయిన శ్రీనివాసరెడ్డి ప్రతీ జర్నలిస్టు పిలిస్తే పలికే వ్యక్తిత్వం కలిగిన నాయకుడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పరిష్కారమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఆయన నియామకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, కేబినెట్ మంత్రులుకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్ గా చేసిన అనుభవాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, డివిజన్ నాయకుడు వలబోజు నర్సింహా చారి, బండారి సిద్దయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు రాళ్లబండి శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# దళారులను నమ్మి రైతులు ఎవరు మోసపోవద్దని



**తొగుట ఫిబ్రవరి28 (ప్రజా జ్యోతి ):** తోగుట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే రాష్ట్రవ్యాప్తంగా పొద్దుతిరుగుడు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో తొగుట మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని రెండు మూడు రోజులలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. దళారులను నమ్మి రైతులు ఎవరు మోసపోవద్దని ప్రభుత్వం క్వింటాకు ధర 6,760 రూపాయలకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదగిరి, సీఈఓ గంగారెడ్డి లు పాల్గొన్నారు.

## తెలంగాణ కళావేదిక దుబ్బాక నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా డప్పు నరేష్ చుంచు



సిద్దిపేట (మిరుదొడ్డి) ప్రజాజ్యోతి : రాష్ట్ర అవతరణ కోసం మలిదశ ఉద్యమంలో. తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ అనేక ప్రజా పోరాటాల్లో ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచి రాష్ట్రం సాధించడంలో కీలకంగా పనిచేసిన ఉద్యమ కళాకారులకు అన్యాయం చేసిందని డబ్బు నరేష్ అన్నారు. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడ్డాక గత టిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేసింది అని తెలిపారు. ప్రజలను చైతన్య పరిచే సత్తా ఉన్న కళాకారులమైన మాకు మేమే చైతన్యం కాకపోవడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. కళాకారుల హక్కుల కోసం తెలంగాణ కళావేదిక అనేక తెలంగాణ కళాకారుల సంఘం నుండి రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గం లో నాపై నమ్మకంతో దుబ్బాక నియోజకవర్గం ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడం నా కళకు దక్కిన గౌరవంగా భావిస్తూ నాకి బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు మద్దెల నర్సింలు కి బొల్గం రాజేష్ తెలంగాణ కళావేదిక సిద్దిపేట జిల్లా అధ్యక్షులు. కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## తల్లిని అవమానించి మాట్లాడడం దైవత్వమా

– రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ): మతం పేరుతో రాజకీయాలు చేస్తూ నవ మాసాలు మోసి జన్మనిచ్చిన తల్లిని అవమానించడం దైవత్వమా అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. బుధవారం రోజున విడుదల చేసిన వీడియో సందేశంలో ప్రసంగిస్తూ రాజ్యాంగబద్ధంగా చట్టం సభలకు ఎన్నికై రాజకీయ లబ్ధి కోసం మాతృత్వాన్ని అవమానపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు.నా తల్లి కావచ్చు,నీ తల్లి కావచ్చు ఏ తల్లి అయినా కావచ్చు మనల్ని ఈ ప్రపంచానికి తీసుకువస్తుంది మాతృమూర్తి అలాంటి మాతృమూర్తిని అవమానించేలా సభ్య సమాజం సిగ్గుపడేలా చవక బారు మాటలు మాట్లాడి క్షమాపణలు చెప్పాల్సింది పోయి బతికి ఉన్న నా తల్లిని ఆత్మ క్షోభిస్తుందని మాట్లాడ దం సమాజంలోని ఏ తల్లి క్షమించదని అన్నారు. తల్లి పై ఇలాంటి దుర్మార్గపు మాటలు మాట్లాడిన బండి సంజయ్ పై బిజెపి నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. నవ మాసాలు మోసి కంటే నా తల్లిని అవమానపరుస్తూ రాజకీయాల్లోకి తల్లిని తీసుకొస్తారా రాజకీయాలకు వాళ్లకి సంబంధం ఉందా అని ప్రశ్నించారు.హుస్నాబాద్ నియోజకవర్గానికి ఐదు సంవత్సరాలుగా ఎంపీగా ఉండి ఏం చేసావని ఎలాంటి అభివృద్ధి చేశారని తెలంగాణ బిడ్డ గా అడిగడం రాజ్యాంగ ఇచ్చిన హక్కు అని అన్నారు. శ్రీరాముడు హిందువులందరికీ దేవుడని, నేను రాముడిని ఆరాధించే వ్యక్తిని అని మద్యం,మాంసం జోలికి వెళ్లకుండా నిఖార్సైన రామ భక్తుడినని అన్నారు. శ్రీరాముడి జన్మ గురించి నేను మాట్లాడి ఉంటే సజీవ దహనానికి సిద్ధమని అన్నారు.మీలా చౌకబారు మాటలు మాట్లాడను నాకు రాదని బండి సంజయ్ ఆరోపించినట్లు శ్రీరాముని అక్షింతల గురించి మాట్లాడితే పత్రికల్లో రాయకపోతుండేనా అని అన్నారు. పొద్దున లేస్తే మందు మాంసం లేకుండా బ్రతకలేని బండి సంజయ్ ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఓడిపోయిన బుద్ధి రాలేదని నా దయ దక్షిణ్యాలతో కాంగ్రెస్ ప్యానల్ లో అర్బన్ బ్యాంకు డైరెక్టర్ అయ్యావని,నీకంటే ముందుగానే మార్క్ ఫెడ్ చైర్మన్ గా కరీంనగర్ ఎంపీ పని చేశానని గుర్తు చేశారు.

## జంగపల్లిలో ఘనంగా సైన్స్ దినోత్సవం



సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పెంచేది విజ్ఞాన శాస్త్రం అని జంగపల్లి ఉ న్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మోర జయప్రద అన్నారు. సర్ సి.వి. రామన్ ఎఫెక్ట్ కనుగొనబడిన సందర్భంగా జంగపల్లి ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు సైన్స్ నమూనాలు, ప్రయోగాలు, రంగవల్లులు, ప్రహేళిక పోటీలను నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమగారి నాగిరెడ్డి, సిద్ధి వెంకటేష్, పేల రవి, కారంపుడి సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసం బండి సంజయ్ దిగ జారుడు మాటలు

– హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో-ఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్



హుస్నాబాద్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ) : ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై ప్రజలకు జవాబుదారీగా పని చేయాల్సిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విచక్షణ కోల్పోయి,అత్యంత హేయంగా,నీచంగా ఓట్ల కోసం దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మండిపడ్డారు. ప్రజాహిత యాత్రలో బాగంగా ఎంపీ బండి సంజయ్ మాట్లాడిన అభ్యంతరకర మాటలను ఖండిస్తూ బుధవారం రోజున స్థానిక విద్యావాణి పాఠశాలలో జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరన్న యాదవ్ మాట్లాడుతూ తమ ఓటు బ్యాంకు రాజకీయం కోసం బండి సంజయ్ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. పొన్నం ప్రభాకర్ పుట్టుక గురించి మాట్లాడి లోకాలకి జన్మనిచ్చిన మాతృదేవతలను తీవ్రంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తప్పు మీద తప్పు చేస్తున్నట్లు,తన మాటలు సవరించుకోబోయి, బ్రతికి ఉన్న పొన్నం ప్రభాకర్ తల్లిని, చనిపోయిందంటూ నివాళులర్పించడం మరింత బాధాకరమైన విషయమని అన్నారు. సిపిఐ నాయకులు గడిపె మల్లేష్ మాట్లాడుతూ ఓటు కోసం బండి సంజయ్ ఇంత నీచంగా దిగజారడం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నామన్నారు. ఇంత నీచంగా మాట్లాడితే జనాలు తరిమికొడతారని హెచ్చరించారు. పెరుమాండ్ల నర్సాగౌడ్ మాట్లాడుతూ బండి సంజయ్ వివాదాస్పద వ్యాఖ్యలు మానుకోవాలని, పున్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్,ముక్కెర సంపత్ కుమార్,పెరుమాండ్ల నర్సా గౌడ్,నాంపల్లి సమ్మయ్య, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్,ఐలేని మల్లారెడ్డి,సంజీవరెడ్డి, ఎల్లయ్య,పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిజెపి లవి ఎన్నికల డ్రామాలు

– బిఆర్ఎస్ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి



హుస్నాబాద్, ఫిబ్రవరి 28 ( ప్రజాజ్యోతి ) : కాంగ్రెస్,బిజెపి పార్టీ లవి ఎన్నికల డ్రామాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయిలేని మల్లికార్జున్ రెడ్డి విమర్శించారు. బుధవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రజల్లో సానుభూతి పొంది ఓట్లు దండుకోవాలని తాపత్రంతో ఒకరినొకరు దూషించుకున్నట్లు నటిస్తున్నారని ఆరోపించారు. వ్యక్తిగత విమర్శల వల్ల అధికారాన్ని సమయాన్ని వృధా చేయడం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదని అన్నారు.ఎన్నికలు డ్రామాలు అపి నియోజకవర్గ అభివృధి వైపు దృష్టి పెట్టండని హితవు పలికారు. నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు జరుగాల్సి ఉందని గత ప్రభుత్వం లో తీసుకువచ్చిన అభివృద్ధి పనులు పెండింగు లో ఉన్నాయని వాటి మీద దృష్టి పెట్టాలనీ స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ప్రజలు గెలిపిస్తే హుస్నాబాద్ నియోజవర్గ పేరును రాష్ట్ర స్థాయి లో పేరు వచ్చే విధంగా గొప్పగా పరిపాలన సాగిస్తానని చెప్పి వంద రోజులు గడువక ముందే ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గం లో బిజెపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరి పై ఒకరు విమర్శలు గుప్పించుకుంటు కొట్లాటల తో హుస్నాబాద్ నియోజక వర్గం పేరును మసక బారెలా చేస్తున్నారని ఆరోపించారు.హుస్నాబాద్ ప్రాంత ప్రజలు ఆదరించి ఒకరిని ఎంపిగా,మరొకరిని ఎమ్మెల్యే గా అధికారాన్ని ఇస్తే ప్రజా సమస్యలు మరిచిపోయి సభ్య సమాజం సిగ్గపడేలా విమర్శించు కోవడం దారుణమని అన్నారు.కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నాయని గెలిచిన నాయకులకు ప్రజలకు మేలు చేయాలని చిత్తశుద్ధి ఉంటే నియోజకవర్గానికి అధిక నిధులు తీసుక వచ్చి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనీ కోరారు. లేని యెడల రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని హెచ్చరించారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ దిష్టిబొమ్మను వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా బండి సంజయ్ హుస్నాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు పొన్నం తల్లిని అవమానించే విధంగా కించపరిచే విధంగా మాట్లాడడం చాలా దుర్మార్గమైనటువంటి చర్య అని, రాజ్యాంగబద్ధ పదవిలో కొనసాగుతున్న బండి సంజయ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది చాలా ప్రమాదకరమైనటు వంటి చర్య అని, రాజ్యాంగబద్ధ హోదాలో ఉంటూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ కించపరిచే విధంగా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థల్ని కాపాడాల్సిన వాళు ప్రజల్లో కులాల పేరుతో మతాల పేరుతో విద్వేషాలను రెచ్చగొట్టి మళ్లీ రాజ్యాధికారం లోనికి రావాలని ప్రయత్నిస్తున్నారని, కపట నాటకాలు ఆడుతున్న వీళ్లకు ప్రజలే భవిష్యత్తులో బుద్ధి చెబుతారన్నారు. మంత్రినీ అసభ్య పదజాలంతో దూషించిన బండి సంజయ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చిన్న శ్రీను, అంకిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు అంజయ్య, సీనియర్ నాయకులు గజవెల్లి సుదర్శన్, నూరోద్దీన్, సిద్ధులు, కొమురయ్య , దుద్దెడ గ్రామ అధ్యక్షులు అఖిల్ ,మధు, ప్రతాప్ చందర్, శంభయ్య, కనకరావు, సంజు, సోషల్ మీడియా ప్రభాస్,నర్సింలు,మిల్క్ రాజు, ర్యగల్లరాజు, దేశాయిరెడ్డి, ఇస్మాయిల్, రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతృత్వాన్ని కించపరచడమేనా మీ పార్టీ నైజం

– టిపీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి



హుస్నాబాద్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ) : సృష్టికి మూలమైన మాతృత్వాన్ని కించపరచడమేనా మీ బిజెపి పార్టీ నైజం అని టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి ప్రశ్నించారు. బుధవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చేపట్టిన ప్రజాహిత యాత్రలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను బేషరతు గా ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిని అవమానించేలా మాట్లాడిన మాటలకు సిగ్గుపడాల్సింది పోయి బ్రతికి ఉన్న పొన్నం ప్రభాకర్ తల్లి స్వర్గంలో ఉందని ఆమె ఆత్మ గోషి స్తుందని మాట్లాడడం వెంటనే తేరుకుని తండ్రి స్వర్గంలో ఉన్నట్లు మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని అన్నారు. ప్రశాంతంగా ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ఆవేశ భరితంగా మాట్లాడడం సరికాదన్నారు. బండి సంజయ్,పొన్నం ప్రభాకర్ ఒకే ప్రాంతానికి చెందిన వారై ఉండి పొన్నం ప్రభాకర్ తల్లి బతికి ఉందా లేదా అని తెలియదా లేక తెలివి లేక మాట్లాడాడా అని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిలో మీ పాత్ర ఎంత మూడు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చావో చెప్పాలని అన్నారు. హిందూయిజం పేరుతో కపటనాటకాలు ఆడుతూ రాజకీయ సంక్షేమం సృష్టించడానికి కుట్రలు చేస్తున్నారని అన్నారు. రాజకీయాలలో అన్ని పక్షాలను గౌరవించడం నేర్చుకోవాలని పార్టీలకతీతంగా సమన్వయంతో మెదిలే వాతావరణం హుస్నాబాద్ ప్రాంతానికి సొంతమని ప్రజాపాలకులు గౌరవప్రదమైన పాలనకు శ్రీకారం చుట్టాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య , మండల అధ్యక్షుడు బంక చందు, అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య , కౌన్సిలర్ వల్లపు రాజు , పోతారం ( ఎస్ ) మాజీ ఎంపిటిసి బొమ్మగాని హరిబాబు గౌడ్, వెన్నరాజు ,పెరుమాండ్ల నర్సాగౌడ్, బూరుగు కృష్ణస్వామి , మైదం శెట్టి వీరన్న , రవీందర్, సంఘ కుమార్ , రమేష్ , గట్టు సాయి కృష్ణ, విశ్వతేజ, సాగర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా చాలా ఘనంగా నిర్వహించినట్లు ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. తిమ్మారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి మండల ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, శాస్త్ర సాంకేతిక ఫలితాలు క్రింది స్థాయి వరకు చేరాలని, ప్రతి స్థాయిలో సైన్స్ వినియోగం పెరగాలని కోరారు. విద్యార్థులు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు ఏ విధంగా రీసైక్లింగ్ చేయాలో విద్యార్థులు పరిశీలించాలన్నారు. సైన్సును చెడు పనుల కోసం కాకుండా మంచి పనుల కోసం ఉపయోగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



ఝరాసంగం, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ ) జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జడ్పీహెచ్ఎస్ జీర్లపల్లి పాఠశాల ప్రాంగణంలో సైన్స్ ఫెయిర్ ను స్థానిక తహసిల్దార్ సంజీవ్ రావు ప్రారంభించారు. సైన్స్ ఫెయిర్ లో భాగంగా విద్యార్థులు చంద్రయాన్ 3, సోలార్ సిస్టం, ఆదిత్య %ూ%1, వాటర్ ప్యూరిఫైయర్, పాఠశాల నమూనా మొదలైన నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు చేసిన ప్రదర్శనను తహసీల్దార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విజయలక్ష్మి, భాగయ్య, మమత రజిత, సునీత సీఆర్ పి చిరంజీవిలు పాల్గొన్నారు.

## రాముని పట్ల పాఠశాలలో జాతీయ సైన్స్ ఫెయిర్ దినోత్సవం



చిన్నకోడూర్,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): రామునిపట్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ ఫెయిర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా హెచ్ఎం రాజశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఫెయిర్ నమూనాలు తయారు చేసిన సందర్శించడం జరిగిందని అన్నారు విద్యార్థులు సైన్స్ ఫెయిర్ కి సంబంధించిన వ్యాఛరచన జరిగిందని అన్నారు విద్యార్థులు సైన్స్ ఫెయిర్ కి సంబంధించిన వ్యాచారచన పోటీలు ఉపన్యాసాలు నిర్వహించారు అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం చంద్రశేఖర శర్మ, వనజ, ఉమారాణి, తిరుపతి బాలకృష్ణారెడ్డి, రాజు పాల్గొన్నారు.

## కంచనపల్లిలో ముగిసిన జాతర ఉత్సవాలు



కొడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 28 మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో గల మల్లికార్జున స్వామి ఆలయం వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొనసాగిన జాతర ఉత్సవాలు బుధవారం రోజుతో ముగిశాయి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున మల్లికార్జున స్వామి ఆలయం వద్ద రేణుకా మాత అమ్మవారి కళ్యాణం ఒగ్గు కళాకారులచే ఘనంగా నిర్వహించారు అమ్మవారికి గ్రామ-స్తులు బోనాలు సమర్పించారు గౌడ సంఘం ఆధ్వర్యంలో గుమ్మటాల బండి డప్పు వాయిద్యాలతో శివసత్తుల నృత్యాలతో ఊరేగింపు జరిపారు గుమ్మటాల బండి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది జాతర ఉత్సవాలలో యాదవ సంఘం సభ్యులు గౌడ సంఘం సభ్యులు గ్రామస్తులు ప్రముఖ నాయకులు గ్రామ పెద్దలు చిన్నలు మహిళలు కంచన్పల్లి చుట్టు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను
# పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రమేష్



**ప్రజాజ్యోతి మెదక్ ప్రతినిధి** : మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రారంభం అయినా ఇంటర్ పరీక్ష కేంద్రాలను బుదవారం జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ సందర్శించారు. కౌడిపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల,మెదక్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్,టి ఎస్ఆర్ డబ్ల్యుఎస్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, విద్యుత్, త్రాగునీరు,మెడికల్, లాంటి సౌకర్యం కల్పించాలని నిర్వాహకులకు సూచించారు.

# మొదటి రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**ప్రజాజ్యోతి మెదక్ ప్రతినిధి** : మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర తెలుగు,హిందీ , ఉర్దూ, సంస్కృతం ,పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 6471 గాను 6113 విద్యార్థులు హాజరయ్యారు.ఒకేషనల్ విభాగంలో 584 గాను 529 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లాలో మొదటి రోజు హాజరు శాతం 94 % గా నమోదైంది.ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షల సమయం.ఈ సంవత్సరం నిమిషం నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు.జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించారు.

## విద్యార్థులు కష్టపడి చదివి 100% ఉత్తీర్ణత సాధిస్తూ మంచి మార్కులు సంపాదించాలి

– జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ అభివృద్ధి అధికారి నాగరాజుగౌడ్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 28** విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ అభివృద్ధి అధికారి నాగరాజ్ గౌడ్ తెలిపారు మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ఆవరణలో ఎస్టీ ఆశ్రమ పాఠశాల ఎస్టీ బీసీ హాస్టల్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవాన్ని పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ అభివృద్ధి అధికారి నాగరాజ్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ కష్టపడి చదివి పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధిస్తూ 10/10 గ్రేడ్ సాధించే విధంగా కృషి చేయాలన్నారు జిల్లా కేంద్రంలో బీసీ హాస్టల్ విద్యార్థులకు పదవ తరగతి పరీక్ష విధానంపై అవగాహన చేయడం జరిగిందన్నారు పట్టుదలతో చదివితే విద్యార్థులు మంచి మార్కులు సాధించడం సులభతరం అవుతుందన్నారు విద్యార్థుల క్రమశిక్షణ వార్షికోత్సవ ఏర్పాట్లపై నాగరాజుగౌడ్ సంతృప్తి వ్యక్తపరచి బీసీ హెచ్ డబ్ల్యు ఓ ప్రణయ్ గారిని ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల బృందాన్ని విద్యార్థులను అభినందించారు విద్యార్థులు అతిథిలకు లీజియమ్స్ ఆటతో ఘనంగా స్వాగతం పలికారు డీజే సౌండ్ సిస్టం లో విద్యార్థులు డాన్సులు చేశారు టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు శేషాచారి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ వార్షికోత్సవంలో పాల్గొని ప్రసంగించి పదవ తరగతి పరీక్ష విధానంపై విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు హెచ్ డబ్ల్యుఒ ప్రణయ్ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో హెచ్ డబ్ల్యూఓ లు జయరాజ్ మహేందర్ రెడ్డి నవీన్ సుమన్ గిరిజనఆశ్రమ పాఠశాల ఇన్చార్జి దుర్గయ్య ఉపాధ్యాయులు నరేందర్ మంజుల రాజేశ్వరి సత్య గౌడ్ వినోద గేమ్ సింగ్ ఏఎన్ఎం వెన్నెల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు బీసీ ఎస్టీ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు





# మంత్రి కొండా సురేఖను కలిసిన అర్చకులు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** తెలంగాణ ధూప , దీప , నైవేద్య , సంఘం అధ్యక్షులు.... దౌలతబద్. వాసుదేవ శర్మ ఆధ్వర్యం లో హైద్రాబాద్ సచివాలయం నందు దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు . కొండా . సురేఖ నీ మర్యాద పూర్వకంగా కలిసి ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 6,700 దేవాలయాల్లో నిత్య ధూప దీప నైవేద్యము చేస్తున్న అర్చకులకు రావలసిన బకాయి వేతనాలను మంజూరు చేసినందుకు గానూ , కృతజ్ఞతలు తలుపుతు సంపూర్ణ ఆరోగ్యం గా ఉండాలని కాంక్షిస్తూ వేద మంత్రోచ్చారణ ల చేత ఆశీర్వదించడం జరిగింది. గత ఏడాది అక్టోబర్ లో కొత్త గా విధుల్లోకి వచ్చిన రాష్ట్ర స్థాయి లో 450 మంది %సఎఅ% అర్చకులకు ఇంకా వేతనాలు ఖాతా లో జమ కాలేదని వారికి జిత బాధ్యులు త్వరగా మంజూరు చేయాలని మంత్రి గారిని యి సందర్భంగా అర్చకులు కొరినారు.... ఉదోగ భద్రత మరియు కనీస వేతనం కావాలని అర్చకులు మంత్రి గారికి విన్న వించు కున్నారు ..యి కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద శంకరం పేట చెందిన. గుడి. చంద్రశేఖర్... కార్యదర్శి తిరునగరి. వెంకటాద్రి స్వామి. రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్.అన్నం బోట్ల . ఫనికుమర్ శర్మ, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు. వెగ్గలము.సంతోష్ శాస్త్రి.. మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుపతి. బసవలింగం స్వామి. జగిత్యాల జిల్లా అధ్యక్షులు. మధవాచారి. యాదాద్రి భువనగిరి జిల్లా బాధ్యులు ...హరికిర్ధి అమరేశ్వర్. లక్ష్మి నరసైయ శర్మ. శివకుమార్ ఆచారి .రాజేశ్వర్ శర్మ శివ ప్రసాద్.. శ్రీనివాసా చార్య వెంకటేశ్వర్లు విద్య సాగర్ వివిధ జిల్లా ల అర్చకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన బగలాముఖీ శక్తిపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

– భక్తజనంతో కిటకిటలాడిన శక్తి పీఠం ప్రాంగణం

– అమ్మవారిని దర్శించుకున్న నీలం మధు

– ఉదయం నుండి ప్రారంభమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు





**శివంపేట ప్రజాజ్యోతి:**దేశంలో ఎక్కడా లేని విధంగా దాతల సహకారంతో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనతికాలంలోనే నిర్మితమైన భక్తులు నీరాజనలు అందుకుంటున్న శ్రీ భగలముఖి అమ్మవారి శక్తిపీఠం మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో ప్రతినిత్యం భక్తులకు దర్శనభాగ్యం కలిగిస్తూ తనను నమ్మిన భక్తులను ఉట్టి చేతులతో పంపకుండా వారు కోరుకున్న కోర్కెలను తీరుస్తూ, భక్తులకు ఎలాంటి ఆవరోదాలు లేకుండా కాపాడుతున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠం,ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమైనాయి,ఉదయం 8 గంటలకు గణపతి పూజ కార్యక్రమం తొ ప్రారంభమై పుణ్యాహవాచము,ప్రధాన దేవత మండప స్థాపనపూర్వకపూజ, అగ్నిప్రతిష్ట,భగలాముఖి సహస్ర వర్తన,మహా మంత్ర హావనము, మంగళ హారతినిరాజనం,మొదలు కార్యక్రమాలతో శ్రీ భగలాముఖి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజు నిర్వహించారు,బగలాముఖి ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు,అమ్మవారి దర్శనాల్లో భక్తులు ఉదయం నుండి బారులు తీరారు, పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం మధు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ,,,, రానున్న రోజుల్లో అమ్మవారి శక్తి పీఠం ప్రసిద్ధి పుణ్యక్షేత్రం గా అవతరిస్తుందని అన్నారు,భక్తులందరూ గురువారం రోజు



అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు,ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,శివకుమార్ గౌడ్,పురుషోత్తమ శర్మ,పత్రల శ్రీనివాస్ గౌడ్, సింగాయపల్లి గోపి,రమణ గౌడ్,వెంకటేష్,పోచ గౌడ్,బాసంపల్లి రామగౌడ్,వంజరి కొండల్,ముద్దుగల లక్ష్మి నరసయ్య,పత్రాల దేవేందర్ గౌడ్,సత్తిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,మొదలగు అమ్మవారి భక్తులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

## శ్రీ మల్లికార్జున జాతర ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 28.** మండలంలోని కంచన్పల్లి లో మల్లికార్జున స్వామి ఆలయంలో జాతర ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కంచన్పల్లి ఎంపీటీసీ నీలబోయిన శివయ్య, మాజీ సర్పంచ్ వర్రె రజిని సుధాకర్, గ్రామస్తులు దుంపల రాములు, దుంపల నరసింహులు తోపాటు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సవాల్లో పాల్గొన్నారు

# విద్యార్థుల్లోని సృజనాత్మకతను గుర్తించాలి

– రాజిరెడ్డి, సుదర్శన్ మూర్తి, బుచ్చ నాయక్





**శివంపేట ప్రజాజ్యోతి:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి దానికి అనుగుణంగా దిశా నిర్దేశం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అని జిల్లా అధికారి,సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి,ఏఎంవో సుదర్శన్ మూర్తి,ఎంఈఓ బుచ్చా నాయక్ అన్నారు,బుధవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా శివంపేట మండలం గూడూరు శివారులో గల కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ ను విజిట్ చేసి విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ చూడడం జరిగింది. విద్యార్థుల కు సైన్స్ %డ% టెక్నాలజీ గురించి వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో హెచ్ఎం మంజుల,కస్తూర్బా గాంధీ ఉఖపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు,

## రాష్ట్ర నాయకులు నీలం మధును శాలువాతో సన్మానించిన నవీన్ గుప్త



**శివంపేట ప్రజాజ్యోతి:**శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా ఆహ్వానం మేరకు మర్యాదపూర్వకంగా నవీన్ గుప్తా ఇంటికి విచ్చేసి తేనేటి విందు స్వీకరించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం మధు ముదిరాజ్,నీలం మధు ను శాలువాతో సత్కరించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు,ఈ కార్యక్రమంలో వారాల గణేష్,బిస్కుందు అంజయ్య, కమలయ్య గారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,లస్కర్ ఆంజనేయులు, సానే ఆనంద్, ఇసుగారి అరుణ్, సరిగారి నారాయణ, షేక్ అలీ, శివంపేట గ్రామ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కాముని నాగేష్, ప్రభులింగం గౌడ్, ఆనందరావు, జంగం నాగేష్, ముద్దుగాల ముత్యాలు, పీఎన్జి యువసేన ఉన్నారు,

## కారు, బైక్ ఢీ.. ముగ్గురు మృతి: పలువురికి తీవ్ర గాయాలు

**నంగునూరు ప్రజాజ్యోతి** :కారు, బైక్ ఢీకొని ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు రాంపూర్ క్రాసింగ్ వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాంపూర్ బద్దిపడగ గ్రామాల మధ్య రైస్ మిల్లు వద్ద కారు అతివేగంగా వచ్చి బైక్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై ఉన్న ఇద్దరు, కారులో ఉన్న ఒకరు మృతి చెందారు, పలువురికి గాయాలయ్యాయి వీరిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతుల్లో బైక్ పై ప్రయాణిస్తున్న రవి (55), ఐలయ్య (55), కారులో ప్రయాణిస్తున్న దుద్దెడ గ్రామానికి చెందిన మమత (28)గా గుర్తించారు. కారు డ్రైవరు అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి బైక్ ను ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందనీ ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాజగోపాల్ పేట ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు





## బీబీపేట్ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణి

– నువ్వుల యువరాజు సహకారంతో

మహంకాళి యువజన సంఘం అధ్వర్యంలో అందజేత






**కల్హేర్ ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్ గ్రామంలో బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, ఇతర పరీక్ష సామాగ్రిని నువ్వుల యువరాజు సహకారంతో మహంకాళి య–ువజన సంఘం అధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి, మండల విద్యాధికారి శంకర్, ప్రధానోపాధ్యాయులు కౌసల్య, ఉపాధ్యాయులు గుండు గోవర్ధన్, అర్జున్, పండరి, బాలరాజు, నరసింహ రెడ్డి, గుండు శ్రీనివాస్, మహేశ్వరి, శ్రీరాం, యువజన సంఘం అధ్యక్షులు కంట్రపల్లి చంద్రశేఖర్, సభ్యులు నామ రాము, పిట్ల నవీన్, పిట్ల శ్రీనివాస్, కటికే నరేష్ పాల్గొన్నారు.

# క్రీమ్ కానిస్టేబుల్ నెల్లూరుకు ఎస్పీ అభినందన

– చైన్ స్నాచింగ్ కేసులో నిందితులను పట్టు కున్న కానిస్టేబుల్ నెల్లూరుకు అభినందించిన ఎస్పీ





**సంగారెడ్డి ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా చైన్ స్నాచింగ్ కేసులో నిందితులను పట్టుకున్న క్రైమ్ బ్రాంచ్ కానిస్టేబుల్ నెల్లూరు ను జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ అభినందించారు. ఈ మేరకు రివార్డ్ అందజేశారు. పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల ఫిబ్రవరి 9న చైన్స్ మ్యాచింగ్ కేసు నమోదు దయింది. అయితే సంగారెడ్డి క్రైమ్ బ్రాంచ్ కానిస్టేబుల్ నెల్లూరు ఈ కేసును చేదించి నిందితులను పట్టుకున్నారు. పటాన్చెరు డిఎస్పి పి.రవీందర్ రెడ్డి, సీఐ మహేష్ గౌడ్, సీఐ శివలింగం, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ సిహెచ్.సదా నాగరాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎస్ శివలింగం, ఎస్సై, మహేష్ గౌడ్, సాయిలు, హెడ్కనిస్టేబుల్ శంకర్ లు అభినందించారు.అలాగే ఎస్పి చెన్నూర్ రూపేష్ అవార్డు (రివార్డ్) అందించారు.

# గంజాయి ఇతర డ్రగ్ మత్తు పదార్థాలపై నిఘా పెంచాలి

– ఏసీపీ బాలాజీ



**జగదేవపూర్, ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి):** మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఏసీపీ బాలాజీ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ ఏసిపి బాలాజీ జగదేవపూర్ పోలీస్ స్టేషన్ సందర్శించి, చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పరిశోధనలో పెండింగ్ ఉన్న కేసుల గురించి ఎస్ఐ చంద్రమోహన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు యొక్క పనితీరును పరిశీలించారు. మండల పరిధిలో ఉన్న గ్రామాలలో సీసీ కెమెరాలు యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు నేను సైతం ద్వారా గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు వ్యాపారస్తులతో కలిసి రిపేర్ చేయించాలని లేదా కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. బార్డర్ పోలీస్ స్టేషన్ అయినందున నిఘా పటిష్టంగా ఉండాలని తెలిపారు. తరచుగా వాహనాల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, తదితర అంశాల గురించి పాఠశాలల్లో కళాశాలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ వారికి కేటాయించిన గ్రామాలను సందర్శించి గ్రామంలో జరుగు మంచి చెడు గురించి ఆరా తీయాలని సూచించారు. ప్రజల ధనమాన రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలని సూచించారు. 5%ం% ఇంప్లిమెంటేషన్ పూర్తిస్థాయిలో చేయాలని సూచించారు. %జష్అం% లో దాదాపు ప్రతిరోజూ డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు నూతన టెక్నాలజీ నేర్చుకోవాలని విధి నిర్వహణలో చాలా ఉపయోగ పడుతుందన్నారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సాధ్యమైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకుని వారి యొక్క సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని సూచించారు. ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా అరికట్టాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్స్, అధికారులు సిబ్బంది నిరంతరం నిఘా ఉంచాలని, ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని సూచించారు. అంతకు ముందు జగదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షలు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.